ఆశీర్వదించండి..

- మరింత అభివృద్ధి చేస్తా
- పనిచేసే ప్రభుత్వాన్ని దీవించండి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీస్‌కుమార్

సైదాపూర్ మండలం రాయికల్‌లో మాట్లాడుతున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్

సైదాపూర్, నవంబర్ 3 : మరోసారి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. గతంలో రెండు సార్లు తనకు అవకాశమిస్తే హుస్నాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేశానిన చెప్పారు. ఈ సారి అవకాశమిస్తే మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజాసంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని కోరారు. సైదాపూర్ మండలంలోని రాయికల్,రాయికల్ తండా, నల్లానితండా, ఘనపూర్‌తండా, ఘనపూర్, ఆకునూర్, గొల్లగూడెం, పెర్కపల్లి, శివరాంపల్లి, సర్వాయిపేట గ్రామాల్లో శుక్రవారం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయాగ్రామాల్లో డప్పుచప్పుళ్లు, నృత్యాలు, కోలాటాలతో ఘనం స్వాగతం పలికారు. ఆయా చోట్ల సతీశ్ కుమార్ మా ట్లాడారు. గడిచిన తొమ్మిదన్నరేండ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందన్నారు. రైతుల కోసం 24గంటల కరెంట్, సాగునీరు, రైతుబందు, రైతుబీమాను అందిస్తున్నారని చెప్పారు. ప్రజాసంక్షేమ పాలన చేసిన ప్రభుత్వానికే ప్రజలు పట్టం కడతారన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని కోరారు. మరోసారి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సతీశ్‌కుమార్‌ను గెలిపిద్దాం..

సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది. మన రాష్ట్రం ఇవాళ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు మనమంతా మద్దుతునిద్దాం. కారుగుర్తుకు ఓటేసి సీఎం నాయకత్వాన్ని బలపరుద్దాం. వొడితల సతీశ్‌కుమార్‌ను మరోసారి భారీమెజార్టీతో గెలిపిద్దాం.

- ఇనుగాల పెద్దిరెడ్డి, హుస్నాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి

హుస్నాబాద్‌లో భారీ బందోబస్తు

హుస్నాబాద్ ఐవోసీ భవనం వద్ద బందోబస్తులో పోలీసు అధికారులు, సిబ్బంది

హుస్నాబాద్, నవంబర్ 3 : హుస్నాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తొలి రోజు శుక్రవారం ఒక నామినేషన్ కూడా దాఖలు కాలేదు. నామినేషన్ల స్వీకరణ కేంద్రమైన ఐవోసీ భవనం వద్ద ఏసీపీ సతీశ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ ఎర్రల కిరణ్, ఎస్ఐలు తోట మహేశ్, వివేక్, తిరుపతి, పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

పొన్నం బీసీల కోసం చేసిందేమీ లేదు..

- హుస్నాబాద్ బీసీ నాయకుడు గట్టు వెంకన్నగౌడ్

హుస్నాబాద్, నవంబర్ 3 : హుస్నాబాద్ నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యతనిచ్చి వారిని వివిధ పదవులతో ప్రోత్సహించిన ఘనత ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్‌దేనని హుస్నాబాద్ పట్టణ బీసీ నాయకుడు గట్టు వెంకన్న గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు కేటాయించినప్పటికీ అన్ని వర్గాలతో మాట్లాడి సముదాయించి బీసీ మహిళకు ఇచ్చిన ఘనత సతీశ్‌కుమార్‌కే దక్కుతుందన్నారు. ఎంపీపీ పదవిని కూడా ఎస్టీ మహిళలకు కేటాయించడం, ఎస్సీ, మైనార్టీ నాయకులకు కూడా పార్టీలో ఇతర పదవుల్లో ప్రాధాన్యతనివ్వడం ఆయనకు బహుజనులపై ఉన్న గౌరవానికి నిదర్శనమన్నారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ ఏనాడు కూడా బీసీల కోసం పనిచేయలేదని ఆరోపించారు.

'పొన్నం' నోరు అదుపులో పెట్టుకో..

నేషనల్ లేబర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

హుస్నాబాద్, నవంబర్ 3: హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌పై పొన్నం ప్రభాకర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నేషనల్ లేబర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి హెచ్చరించారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలకు పాల్పడ్డాడని, అటువంటి విమర్శలకు పోతే పొన్నం బయటకూడా తిరగలేని పరిస్థితి ఏర్పడతుందన్నారు. హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బీలూనాయక్, నాయకులు లింగాల సాయన్న, పరశురామ్, గద్దల రమేశ్, బత్తుల మల్లయ్య, శ్రీకాంత్, ప్రభాకర్‌రెడ్డి, రామచంద్రం, వెంకటస్వామి, జనార్దన్, ప్రేమ్‌కుమార్, రవి ఉన్నారు.

పొన్నం ప్రభాకర్‌ది బ్లాక్‌మెయిల్ రాజకీయం

అక్కన్నపేట, నవంబర్ 3: కాంగ్రెస్ నాయకుడు పొన్నం ప్రభాకర్‌ది బాక్లమెయిల్ రాజకీయమని, కరీంనగర్‌లో రౌడీ, గుండాయిజం చేస్తూ 1993లో ఎన్ఎస్‌యూ ప్రెసిడెంట్‌గా ఉండి హత్యా రాజకీయాలు చేసిన పొన్నం చరిత్ర ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలందరికీ తెలుసునని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ మాలోతు రామచంద్రం, ఆల్ ఇండియా బంజరా సేవా సంఘం రాష్ట్ర నాయకుడు గుగులోతు తిరుపతినాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజునాయక్ గుర్తు చేశారు. శుక్రవారం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. హుస్నాబాద్ అభివృద్ధి ప్రదాత, మచ్చలేని నేత, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదీ లేదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అధికంగా ఉండే గిరిజనులు ఎమ్మెల్యే సతీశ్ కుమార్ వెంటే ఉంటారని గిరిజన సంఘాల నేతలు స్పష్టం చేశారు. సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాలోతు సత్యంనాయక్, లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు భూక్యా కృష్ణనాయక్, గిరిజన అభివృద్ధి సంఘం అధ్యక్షుడు భూక్యా వీరన్ననాయక్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

జోరుగా ఇంటింటి ప్రచారం..

అక్కన్నపేట: బస్సులో ప్రచారం చేస్తున్న ఎంపీపీమాలోతు లక్ష్మీబీలూనాయక్, నాయకులు

అక్కన్నపేట, నవంబర్ 3: హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల వ్యాప్తంగా శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అక్కన్నపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్ కుమార్ మూడోసారి విజయం సాధించాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, ఎంపీపీ మాలోతు లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ ఆధ్వర్యంలో ప్రచారాన్ని ప్రారంభించారు. రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కందుల రాంరెడ్డి, టౌన్ అధ్యక్షుడు నక్క రాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి మిట్టపల్లి రాజు, కార్యకర్తలు ఉన్నారు.

జిల్లెలగడ్డలో ప్రచారం

హుస్నాబాద్‌రూరల్, నవంబర్ 3: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యేగా వొడితెల సతీశ్‌కుమార్‌ను మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని జిల్లెలగడ్డ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి, సర్పంచ్ లావుడ్య స్వరూప, బీఆర్ఎస్ నాయకులు సదర్, కొండల్ ఉన్నారు.

హుస్నాబాద్‌రూరల్: జిల్లెలగడ్డలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ మానస, నేతలు

భారీ మెజార్టీతో గెలిపించాలి

18వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, నవంబర్ 3 : నిరంతర ప్రజాసేవకుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్ కుమార్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమా న్ని సమానంగా అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు ఆశ్వీర్వదించాలన్నారు. ప్రచారంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, పట్టణాధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్‌ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మిర్యాల రమేశ్, గూళ్ల రాజు, బొజ్జ హరీశ్, వాల సుప్రజ, కో-ఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, బీఆర్ఎస్ నాయకులు పూదరి రవీందర్, బండి పుష్ప, యాటకార్ల స్వరూప, బోజు రవీందర్, గోనెల మధుకర్, దొంతరబోయిన శ్రీనివాస్, గందె చిరంజీవి, మల్లేశం తదితరులు ఉన్నారు.

కోహెడలో ..

కోహెడ, నవంబర్ 3: కోహెడ మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బస్వాపూర్‌లో సీనియర్ నాయకులు కొక్కుల సురేశ్, మసీదులో ముస్లింలతో సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలో ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరికోలులో సర్పంచ్ కోహెడ చంద్రకళ ముదిరాజ్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. చెంచెల్‌చెర్వుపల్లిలో మండలాధ్యక్షుడు ఆవుల మహేందర్, పొన్నాల లక్ష్మణ్ భీంరెడ్డి రాజిరెడ్డి, తూటిబాపురెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నేత చేరిక

మైసంపల్లి గ్రామానికి చెందిన ఇప్ప కనుకయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ కనుకయ్యకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖధీర్, నాయకులు జాలిగాం శంకర్, తిప్పారపు నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కోహెడ లో కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఫ్యాక్స్ చైర్మన్ దేవేందర్‌రావు